# కొండపల్లి వైభవం

డా. ఈమని శివనాగిరెడ్డి - స్థపతి



శ్రీరాఘవేంద్ర

# ఈ పుస్తకంలో


| | |
|---|---|
| 1. కొండపల్లి చరిత్ర-పరిచయం | 1 |
| 2. కొండపల్లి కోట : కథలు, గాథలు | 1 |
| 3. సాహిత్యంలో కొండపల్లి | 14 |
| 4. శాసనాల్లో కొండపల్లి | 20 |
| 5. కొండపల్లి చరిత్ర : ముదిగొండ చాళుక్యులు | 23 |
| 6. కళ్యాణ చాళుక్యులు | 23 |
| 7. కాకతీయులు | 25 |
| 8. రెడ్డిరాజులు | 27 |
| 9. గజపతులు | 31 |
| 10. అడపా(కమ్మ) కూనయ | 33 |
| 11. విజయనగర చక్రవర్తులు | 34 |
| 12. బహమనీలు | 37 |
| 13. కుతుబ్‌షాహీలు | 38 |
| 14. గుంటుపల్లి ముత్తనామాత్యుడు | 43 |
| 15. నూజివీడు జమీందారు | 44 |
| 16. మొఘల్‌లు | 45 |
| 17. అసఫ్‌జాహీలు-ఫ్రెంచి-బ్రిటీషువారు | 46 |
| 18. బ్రిటీషువారి సమాధులు | 48 |
| 19. కొండపల్లికోట-కట్టడాలు | 49 |
| 20. అనుబంధం : బెజవాడ దుర్గము : పింగళి గోవిందయ్య | 57 |
| 21. కొండపల్లి శిల్పాలు | 61 |
| 22. కొండపల్లికోట - కట్టడాల ఛాయాచిత్రాలు | 64 |

# కొండపల్లి కరణాలు, కవిసోదరులు బుద్ధిరాజు హనుమంతరావు, దేవ[రాజు సూర్యనారాయణరావు రాసిన కొండపల్లి చరిత్రను కూడా మనం తెలుసుకోవచ్చు

## దుర్గ నిర్మాణము

కొండపల్లి దుర్గము కృష్ణాతీరమునకు 5 మైళ్ళు దూరములో కట్టబడినది. దీనికి రెండు మైళ్ళ క్రింద నొక కోట ప్రాకారమున్నది. దీని చుట్టుకొలత రమారమి 12 మైళ్ళు యుండును. చుట్టును ప్రాకారము గలదు. యీపర్వత ప్రాకారము నంటియున్న కోటకు దిగువ చుట్టూ కందకము కూడా గలదు. కందక మెల్లప్పుడు కొండలలోనుండు యేటిప్రవాహముచే నింపబడు చుండును. క్రింది ప్రాకారమునకు దుర్గమునకు ఒక మైలు దూరముండును. యీ మైలు దూరములో దుర్గము బోవుటకు రెండు దారులు గలవు, రాచబాట, రాళ్ళబాట. రాచబాటగుండా సైనికులు, పదాతులు, యేనుగులు వచ్చుటకు వీలుగానున్నది. రాళ్ళ బాట రహస్యముగా నుంపబడి దుర్గాధ్యకుల ప్రాణరక్షణ కనుకూలముగా నుండి పారిపోవుటకు వీలుగానుండెను. ప్రతీ ప్రాకారమునకు బురుజులు కట్టబడినవి. బురుజులపై సేనానాయకులు గావలి కాయుచుండెడివారు. ప్రాకారములు దుర్గముచుట్టునున్న మహోన్నత పర్వతమునంటి యున్నవి. మధ్యమధ్య కొండవరుసలే పెట్టని ప్రాకారములై దుర్గమునకు వింతశోభను దెచ్చుచుండెను. ప్రాకార సమన్వితమైన యేడు బుఱుజులు దాటి పైకి పోయిన ఒక సింహద్వారము కనుపట్టును. ద్వారము దాటి లోనికిపోయిన మహోతమైన మరియొక ప్రాకారము దుర్గము నావరించి అరివర్గముల కభేద్యమై శాత్రవులకు భయంకరమై చూపరుల కానందమై యలరారు చుండును. యిట్టి ప్రాకార వరుసల మధ్యనున్న కట్టడములు, సౌధములు ప్రాచీనసభ్యతా శిల్పసౌభాగ్యమును వేనోళ్ళ చాటుచున్నవి. ధనాగారములన్నియు ఒకచో వరుసగా కట్టిరి. వీటిని రక్షించుటకు సైనికుల గృహము లుండెను. సైనిక గృహముల కావల సేనాపతుల సౌధరాజము లుండెను. సేనాపతుల సౌధవీధి ప్రక్కనే రాజమహలులు శూరవనితల అంతఃపురములు, వుద్యాన వనములుండెను. రాజ వీధుల సమీప భాగమున

అరఫర్లాంగు దూరములో దర్బారు భవన మొకటి నిర్మింపబడెను. దర్బారు భవనము పైనున్న శిలావిగ్రహములు, శిలాలతలు ప్రాచీన శిల్పకారుల ప్రావీణ్యతను చాటు చుండెను. భవనపు క్రిందిభాగమున గజశాలలు అశ్వశాలలు మహాభయంకరముగ గట్టబడెను. దుర్గరక్షణకై చుట్టున్న పర్వత పంక్తులపై నాలుగు రక్షణ ప్రదేశములు కట్టబడెను.

## హనుమంతు కొండ

యాప్రదేశము దుర్గమునకు తూర్పు భాగమున నున్నది. భవనమునకు దీనికి మైలుదూరముండును. ఈ కొండ బురుజుపైన నొకచిన్న గేటు కలదు. అందు సైన్యాధ్యక్షుడు నివసించుటకు సౌకర్యము లొనర్చబడెను. ఈ బురుజున 500 సైనికులు కవచధారులై కాపలా కాయుచుండెడివారు. ఈ కొండ నెక్కి వీక్షించినచో నిజామురోడ్డు, కృష్ణానది గోచరించును.

## ఎఱ్ఱ బురుజు

ఇది దుర్గమునకు దక్షిణ భాగమున నున్నది. దుర్గమునకు సుమారు రెండు మైళ్ళదూరములో నున్నది. ఈబురుజు యెత్తైన ప్రదేశములో కట్టబడి పర్వతముల వరుసనంటి సుమారు 50 మైళ్ళ దూరముననున్న ప్రదేశములను చూచుటకు వీలుగా నుండునట్లు కట్టబడినది. యీ బురుజు నుండి అమరావతి మొదలగు పుణ్యస్థలములు వీక్షింపవచ్చును. ఈ బురుజున వేయిమంది సైనిక పటాలముండెడిది.

## యెద్దు కొండ

యీ ప్రదేశము దుర్గమునకు పడమట భాగమున నున్నది. యిదియు పై నుదహరించిన రెండు బురుజులకన్నను యెత్తయి చిత్ర విచిత్ర శిల్పములచే చెక్కబడిన కోటప్రాకారములతో నావరింపబడి సైన్యముల పురికొల్పుటకు నగారా మ్రోయించు సైనికులకు వీలుగా కట్టబడినది. ఈ బురుజున 1000 మంది సైనిక పటాలముండెడిది. ఈబురుజునుండి వీక్షించిన నందిగామ సీమయంతయు గనుపించును.

## ఒంటి మన్యము

కొండపల్లి కోట నిర్మాణము యొక్క రహస్య మంతయు ఈబురుజు కట్టడములోనే విశదమగును. ఈబురుజు నేల మట్టమునుండి రెండువేల అడుగుల యెత్తున నుండును.

## సాహిత్యంలో కొండపల్లి

కొండపల్లి గురించి, కొండపల్లి పాలకుల గురించి, మధ్యయుగం, మధ్య యుగానంతర సాహిత్యంలో కొన్ని ప్రస్తావనలు కనిపిస్తున్నాయి. కొండపల్లి పాలకుడైన అడపా కూనయ్య (కమ్మవంశీకుడు) గురించి బేతపూడి కృష్ణయమంత్రి రచించిన **జానకీరాఘవం**లోనూ, విజయనగర ప్రభువైన హరిహరరాయలి కాలంలో కొండపల్లి పాలకుడైన రాయనమంత్రి భాస్కరుని గురించి జనశృతిలోనూ, చింతగుంట కోదండ రామకవి రాసిన **సునందాపరిణయం**లోనూ, శ్రీనాధునికి ఆపాదించబడిన కొన్ని **చాటువు**ల్లోనూ, కొండపల్లి పాలకుడైన పాత్రప్రహరేశ్వర గజపతి గురించి శ్రీకృష్ణదేవరాయలు రచించిన **ఆముక్తమాల్యద**లోనూ, కుమార దూర్జటి రాసిన **కృష్ణరాయవిజయం**లోనూ, క్రీ.శ.16వ శతాబ్దానికి చెందిన ఎర్రన అనే కవి రచించిన **సకలనీతి కథావిధానం**లోనూ, అద్దంకి గంగాధరకవి రచించి, ఇబ్రహీమ్ కుతుబ్‌షాకు అంకితమిచ్చిన **తపతీసంవణోపాఖ్యానం**లోనూ, క్రీ.శ.16వ శతాబ్ది చివరి దశకంలో కొండపల్లిని పాలించిన ముకుంద హరిశ్చంద్ర బాహుబలేంద్రుని ఆస్థానకవి లింగ చిక్కయ్య రచించిన **గోవ్యాఘ్రసంవాదం**లోనూ, వడ్లపూడి పెద్దయ్యకవి రచించిన **మాఘమహాత్మ్యం**లోనూ ప్రస్తావనలున్నాయి.

బేతపూడి కృష్ణయమంత్రి రచించిన **జానకీరాఘవం**లో కొండపల్లి పాలకుడైన విద్యాధరగజపతికి కుడిభుజంగా ఉన్న అడపాకూనయ, కొండపల్లిని పరిపాలించినట్లు-

శా॥ శ్రీలక్ష్మీ రమణీశపాదయుగజీవంబునంబుట్టిగం
గాలీలావతి తోడబుట్టువయి లోకాలోక పర్యంతము
బాలించు ధరణీతలం బడపకూనయ్య క్షమానాధుడు
ద్వేల శ్రీకర కమ్మసత్కులమునం దీపించు సత్కీర్తుల

గీ॥ కనక మణిమయ భూషణ గజతురంగ
మౌక్తికచ్ఛత్ర చామర మకరటెక్కె
ములను విద్యాధరునిచేత నెలమినందె
నతడు గజపతి కుడిభుజమనగమిగుల

గీ॥ **కొండపల్లి** కొండవీడు లఖండ వైభ
వమున నాఖండలునిరీతి, నమరనేల

తునదుకీర్తి ప్రతాప సుధాంశుపద్మ

హితఘనప్రభ బ్రహ్మాండమెల్లనింప' అనే పద్యాలు పేర్కొంటున్నాయి.

విజయనగర పాలకుడగు హరిహరరాయలి కాలంలో రాయన మంత్రి భాస్కరుడు, కొండపల్లి పాలకుడని ఒక కవి చెప్పిన పద్యము-

సీ॥ ఉత్తుంగ భుజమానుదత్తనందాపురీ
పుణ్యాగ్రహారాంశభోక్తయితడె
ఆజన్మసంసిద్ధ భూజనప్రఖ్యాత
దానసింహాసనా ధ్యాసి యితడె
**కొండపల్లీ** రాజ్యమండలాఖిల మహా
గణిక సందోహాగ్రగణ్యుడితడె
వైకుంఠ తీర్థ నిర్వాణ సంయమి కృపా
సంవర్థితాఖిలైశ్వర్యుడితడె

తే.గీ॥ కొండవీడుద్దగిరి వినుకొండ గుత్తి
పానగల్విజయనగరాది పట్టణముల
యర్థులకు నిచ్చునితడె యిష్టార్థమనుచు
జగము రాయనభాస్కర ప్రగడు ఁబొగడు.

అతని గురించి జనశ్రుతిలోనున్న మరికొన్ని పద్యాలు

ఉ॥ ఉన్నరొ **కొండపల్లి** సచివాగ్రణి రాయనమంత్రి పట్టి బా
చన్న జలాన్న సత్రమెడసైనపథంబున బెట్టునెయ్యిరా
జాన్నము లొల్పు పప్పుపదియారు తెరంగుల కూరగాయలు
న్నెన్నెల గుజ్జుబోలు దధిసవికాలమవారితంబుగన్

సీ॥ త్రిపురాంబికామహాదేవి కుద్యత్ప్రప।
పుర శాసనునకు చామరయుగంబు
ప్రాకారగోపుర ప్రాసాదములు ధాన్య।
వాటి సోమేశ్వరా వాసమునకు
ప్రాజ్య ప్రతిష్టంగా రంగభోగములు కా।
కుత్థ్ను వల్లభునకు **గొండపల్లి**

## కాకతీయులు

మొదట రాష్ట్రకూటులు, తర్వాత కళ్యాణచాళుక్యుల సామంతులుగానున్న కాకతీయులు క్రీ.శ.1158లో రుద్రదేవునితో స్వతంత్రపాలన ప్రారంభించి, క్రీ.శ. 1323లో ప్రతాపరుద్రుడు ఢిల్లీ పాలకుల చేతిలో బందీగా కొనిపోయేంతవరకూ మొత్తం తెలుగునేలను పాలించారు.

కాకతీయరుద్రదేవుని క్రీ.శ.1163 నాటి హనుమకొండలోని వేయిస్తంభాలగుడి శాసనంలో, రుద్రుడు, ఇతర ప్రాంతాలతోపాటు వెలనాడును జయించి, కృష్ణానది రెండువైపులాగల భూభాగాలను సొంతంచేసుకున్నాడని చెప్పబడింది. అంతేకాక ఆ శాసనంలో పేర్కొన్న గోవిందరాజును **కొండపల్లి** దుర్గాధిపతి గోవిందదండనాథునిగా పరిశోధకులు గుర్తించారు.

*2. .... అన్మకుండా పురవరేశ్వర..*

*3. శ్రీ మన్మమహా మండలేశ్వర కాకతీ*

*4. య రుద్రదేవరాజులు....*

*31. ...ద్ధారాపాత నిపాతనైక చతురం*

*32. గోవిందరాజాహ్వాయం....*

(**యాన్యుయల్ రిపోర్ట్ ఆన్ ఎపిగ్రఫీ**(ఏపీ) - 1965 (నం.320)

దీంతో, కళ్యాణచాళుక్యుల అధీనంలోనున్న కొండపల్లి కాకతీయుల పరమైంది. ఇదే దిగ్విజయయాత్రలో రుద్రుడు క్రీ.శ.1185లో త్రిపురాంతకేశ్వరుని దర్శించుకొని, ఆస్వామి అంగరంగ వైభోగాలకోసం, తన అధీనంలోనున్న కొండపల్లినాటిలోని రేవూరును దానంచేశాడు.

రుద్రుని తరువాత కొండపల్లిప్రాంతం గుడిమెట్టనుంచి పాలించిన చాగిరాజుల పాలనలో కొంతకాలం ఉన్నట్లుగా స్థానిక చరిత్రలు చెబుతున్నాయి.

కాకతీయ గణపతిదేవుడు మల్యాల చౌండసేనాని నాయకత్వంలో క్రీ.శ.1201వ సంవత్సరంలో తీరాంధ్రలోని దివిసీమపై దండెత్తి దివి దుర్గాధిపతి అయిన పినచోడ(డి) రాజును ఓడించాడు. దీంతో దివిసీమ వరకూ కాకతీయగణపతిదేవుని అధీనంలోకి రావటాన, కొండపల్లికూడా ఆయన పాలనలోనే ఉందని చెప్పటానికి వీలుచిక్కింది. ఈ సందర్భంగానే, పినచోడేశ్వరుని కొడుకైన జాయపసేనానికి, కాకతీయ గజసైన్యాధ్యక్షునిగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kondapalli+Vaibhavam**

* * *